


నిర్మల్అర్బన్ : బీఆర్ఎస్‌లో చేరిన వెంగ్వాపేట్ గ్రామస్తులు



నిర్మల్‌టౌన్ : ప్రచారం చేస్తున్న ధర్మాజీ రాజేందర్, నాయకులు



సారంగాపూర్ : మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

## బీఆర్ఎస్‌కు అండగా ఉండండి

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- ఇంటింటా విస్తృతంగా ప్రచారం

సోన్, నవంబర్ 8 : బీఆర్ఎస్‌కు ప్రజలంతా అండగా ఉండాలని నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్, మేడిపెల్లి గ్రామాల్లోని యువకులు పెద్ద సంఖ్యలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంగళవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధిని చేసుకుందామని, ప్రతి ఒక్కరూ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ గాండ్ల విలాస్, ముత్యంరెడ్డి, నాయకులు అల్లోల తిరు పతిరెడ్డి, చిల్ల భోజన్న, కొప్పుల కృష్ణ, మాలేపు నితిన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సోన్‌తోపాటు ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ మోహినొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ మహేందర్‌రెడ్డి సర్పంచ్‌లు పాల్గొన్నారు. నిర్మల్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

### అభివృద్ధి చేసిన పార్టీకే పట్టం కట్టండి

నిర్మల్ అర్బన్, నవంబర్ 8 : రాష్ట్రాన్ని, నిర్మల్ నియోజక వర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన పార్టీకే పట్టం కట్టాలని బీఆర్ఎస్ యువ నాయకుడు అల్లోల గౌతం రెడ్డి, నిర్మల్ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీలో అల్లోల సుమతీ గోవర్ధన్ రెడ్డి, సంపత్ రెడ్డి, అల్లోల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

### మామడలో..

మామడ, నవంబర్ 8 : మండలంలోని బందల్ ఖానాపూర్ గ్రామానికి 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం యువ నాయకుడు అల్లోల గౌతంరెడ్డి, మంత్రి సోదరుడు అల్లోల దేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గౌతంరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి, సర్పంచ్ రాజన్న గంగారాం, తులసీ పాల్గొన్నారు.

### బోయవాడలో..

నిర్మల్ టౌన్, నవంబర్ 8 : నిర్మల్‌లోని బోయవాడలో రైతు బంధు సమితి పట్టణ కన్వీనర్ ధర్మాజీ శ్రీనివాస్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎఫ్ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, సీనియర్ నాయకుడు అప్పాల మహేశ్, నాయకులు నర్సయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.



సోన్ : మంత్రి అల్లోల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మేడిపెల్లి యువకులు

### బీఆర్ఎస్‌లో చేరిక

సారంగాపూర్, నవంబర్ 8 : మండలంలోని ఆదివాసీ తండాకు చెందిన 100 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్తకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొత్తపల్లి మాధవరావు, డీసీపీ డైరెక్టర్ ఐరన్ రెడ్డి, అడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ చందు, ఆలూరు సొసైటీ చైర్మన్ మాణిక్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ దత్తురాం త్రైతల్, తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, నవంబర్ 8 : వివిధ గ్రామాలకు చెందిన 50 మందికి పైగా యువకులు బుధవారం డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి గెలుపుకోసం తాము బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలి పారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేం దర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, కల్లెడ భూమన్న తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మణచాంద : బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



సోన్ : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



నిర్మల్‌అర్బన్ : బీఆర్ఎస్‌లో చేరిన వారితో యువ నాయకుడు గౌతంరెడ్డి

## ఎన్నికల రాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, నవంబర్ 8 : జిల్లాలో ఈ నెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ సిబ్బందికి మొదటి దశ రాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రవీణ్‌కుమార్, అధికారులతో కలిసి రాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పీవో, ఏపీవోలకు మొదటి విడుతలో రాండమైజేషన్ నిర్వహించామని పేర్కొన్నారు. నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజక వర్గాల్లో మొత్తం 4735 మందికి ఈ ప్రక్రియలో అవకాశం కల్పించామని తెలిపారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, డీఆర్వో లోకేశ్, డీఈవో రవీందర్ రెడ్డి, ఈ మేనేజర్ నదీం పాల్గొన్నారు.

### మీడియా సెంటర్‌ను పరిశీలన..

జిల్లా కేంద్రంలోని మీడియా సెంటర్‌తో పాటు ఈవీఎం బాక్స్‌లను భద్రపరిచే కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ బుధవారం పరిశీలించారు. భద్రతపరమైన చర్యలు తీసుకోవాలని రోజు వారీగా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని కోరారు.

### గడువులోపు పన్ను వసూలు చేయాలి

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో‌ఆస్తి పన్నును గడువులోపు వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో భైంసా, నిర్మల్, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో పన్నుల వసూళ్లపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణాళిక ప్రకారం మార్చి 31లోగా వందశాతం వసూలు చేయాలని కోరారు. పట్టణాల్లో తెలంగాణ హరితహారం, నర్సరీ మొక్కలను పెంచాలని, పారిశుధ్యం కోసం ప్రణాళికలు తయారు చేయాలని, రాబోయే ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కమిషనర్లు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అధికారులు నాగేశ్వర్‌రావు, హరిభూషణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మణచాంద, నవంబర్ 7 : వరిధాన్యం కొనుగోలు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పీచర గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2203, బీ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2183ల మద్దతు ధర చెల్లిస్తుందని పేర్కొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి..

లక్ష్మణచాంద, నవంబర్ 8 : పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రత్యేకాధికారి నవిత, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రత్యేక దృష్టి సారించాలి..

సోన్, నవంబర్ 8 : ఉపాధ్యాయులు చెప్పిన అంశాలపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి పేర్కొ న్నారు. బుధవారం సోన్ మండలం వెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాలను సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 8 : ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శివాజీ చౌక్ వద్ద ట్రాఫిక్ పోలీసులతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడారు. ద్విచక్ర వాహనాలను నడిపే వారు హెల్మెట్, కార్లను నడిపే వారు సీటు బెల్ట్‌ను ధరించాలని తెలిపారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరని ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితమని పేర్కొన్నారు. నష్టాల్లో ఉన్న సంస్థను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో టీవీ రమణ, కేఎం రెడ్డి, ఎల్ నర్సయ్య, నారాయణ, మల్లయ్య, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.